ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -350 పేజీలు - 08 వెల - 06/-
మంగళవారం 25 మార్చి 2025

# తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

## రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

**వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు**

**అడవుల్లో మంటలు వ్యాపించకుండా అప్రమత్తం**

**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం**



అమరావతి,**మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**
వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు.

## నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ

-ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు

2లో

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

## సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,**మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. మిగతాది 2లో...

# ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ,**మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. మిగతా 2లో...



# రూ.5,258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్...

**హుండీ ద్వారా రూ.1,729 కోట్ల ఆదాయ అంచనా**

**ఉద్యోగుల జీతభత్యాలకు రూ.1,773.75 కోట్లు**

**స్విమ్స్ ఆసుపత్రికి రూ.120 కోట్లు కేటాయింపు**

**హిందూ ధర్మ ప్రచారానికి రూ.121.5 కోట్లు**



2లో

# ఉద్యోగుల బకాయిలు

## రూ. 6,200 కోట్లు విడుదల

**సంతోషం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు**

అమరావతి,**మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**ఏపీలోని ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసింది. జీఎల్ఐ, జీపీఎఫ్ కు చెందిన రూ. 6,200 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులు నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. రేపు లేదా ఎల్లుండి సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయి. నిధుల విడుదలపై ఉద్యోగులు, ఎన్జీవో అసోసియేషన్ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిధుల విడుదలకు సంబంధించి ఆర్థికశాఖకు ఆదేశాలు జారీ

# కూటమి ప్రభుత్వం వస్తూనే బీమాను ఎత్తేసింది

**ఉచిత పంటల బీమాను రైతుల హక్కుగా అమలు చేశాం: జగన్**

**రైతు భరోసా నిధులూ ఇవ్వలేదని మాజీ సీఎం ఆరోపణ**

**సున్నా వడ్డీ రుణాలను ఎగ్గొట్టిందని మండిపడ్డ జగన్**



పులివెందుల **మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ లో అకాల వర్షం కారణంగా పులివెందుల నియోజకవర్గంలో పంట నష్టపోయిన అరటి రైతులను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సోమవారం పరామర్శించారు. ఉదయం వైఎస్సార్ జిల్లా తాతిరెడ్డిపల్లికి జగన్ చేరుకున్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగితెలుసుకున్నారు. మిగతాది 2లో...

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ...

**మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం**

**ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ**

**ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జీఎన్ యూ**

**రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న అంతర్జాతీయ విద్యా సంస్థ**

2లో




# ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

**కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం**

**ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు**



2లో

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

**(మొదటి పేజీ తరువాయి)**

దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

**(మొదటి పేజీ తరువాయి)**దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడచం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

## తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

**(మొదటి పేజీ తరువాయి)**

తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.

## రూ.5,258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్...

తిరుమల **మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 2025-26 సంవత్సరానికి గాను రూ.5,258.68 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు అధికారులు వ్యయాలను క్రమబద్ధీకరించి, భక్తులకు మరింత మేలు జరిగేలా, హిందూ ధర్మ వ్యాప్తికి తోడ్పడేలా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది రూ.78.83 కోట్లు అధికం. కొంతమేర కేటాయింపులను తగ్గించారు.

ఈ బడ్జెట్‌లో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అంచనా వేశారు. హుండీ కానుకల ద్వారా రూ.1,729 కోట్లు, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ద్వారా రూ.1,310 కోట్లు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.600 కోట్లు, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.310 కోట్లు, ఆర్జిత సేవల టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.130 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. గదులు, కళ్యాణమండపాల అద్దెల ద్వారా రూ.157 కోట్లు, తలనీలాల విక్రయం ద్వారా రూ.176.5 కోట్లు ఆదాయం సమకూరనుంది.కేటాయింపుల విషయానికి వస్తే, ఉద్యోగుల జీతభత్యాల కోసం రూ.1,773.75 కోట్లు, ముడి సరుకుల కొనుగోలుకు రూ.768.5 కోట్లు, కార్పస్, బ్యాంక్ డిపాజిట్లకు రూ.800 కోట్లు కేటాయించారు. ఇంజనీరింగ్ పనుల కోసం రూ.350 కోట్లు, గరుడ వారధి పనులకు రూ.28 కోట్లు, స్విమ్స్ ఆసుపత్రికి రూ.120 కోట్లు కేటాయించారు. ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు రూ.80 కోట్లు, ఇతర సంస్థల గ్రాంట్లకు రూ.130 కోట్లు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టులు మరియు అనుబంధ ప్రాజెక్టులకు రూ.121.5 కోట్లు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం కింద రూ.50 కోట్లు, టీటీడీ విద్యాసంస్థలు, ఇతర యూనివర్సిటీల గ్రాంట్లకు రూ.189 కోట్లు కేటాయించారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం కోసం రూ.203 కోట్లు, నిఘా, భద్రతా విభాగానికి రూ.191 కోట్లు కేటాయించారు. టీటీడీ వైద్యశాలలకు రూ.41 కోట్లు, స్విమ్స్ గ్రాంట్స్ కు రూ.60 కోట్లు, బర్డ్, ప్రాణదాన ట్రస్ట్ లకు రూ.55 కోట్లు కేటాయించారు.

## క్యాన్సర్ విజృంభణపై ప్రభుత్వం అప్రమత్తం

### టెస్టులు నిర్వహించాలని ఆదేశంమంత్రి సత్యకుమార్ సమీక్ష

**అమరావతి,మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)** గతకొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని బలభద్రపురం గ్రామం హాట్ టాపిక్ గా మారింది. పదుల సంఖ్యంలో అక్కడి ప్రజలు క్యాన్సర్ భారిన పడడంతో తీవ్రకలకలం రేగింది. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం ఇంటింటి సర్వే చేస్తూ వైద్య సేవలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించింది. తాజాగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కొంత కాలంగా జరుతున్నాయన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.అనపర్తి ఎమ్మెల్యే బలభద్రపురం క్యాన్సర్ బాధితులకు సంబంధించి ప్రస్తావించారు. 30కి పైగా టీంలను బలభద్రపురం పంపడం జరిగిందని అన్నారు. గత మూడేళ్ళలో బలభద్రపురంలో క్యాన్సర్ కారణంగా 19 మంది మరణించారు. ఇప్పుడు 32 సస్పెక్టడ్ క్యాన్సర్ కేస్ లు ఉన్నాయి. దేశంలో 14 లక్షలకు పైగా క్యాన్సర్ కేస్ లు ఉన్నాయి.. ఏపీ లో 73 వేల క్యాన్సర్ కేస్ లు నమోదు అయ్యాయని తెలిపారు. ?పది వేల జనాభా ఉన్న గ్రామంలో 16 క్యాన్సర్ కేసులు ఆవరేజ్ న ఉండాలి. కానీ బలభద్రపురంలో అసాధారణ పరిస్థితి లేదు. క్యాన్సర్ పై ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు కల్పిస్తున్నాం. పి హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ లకు ట్రైననింగ్ ఇచ్చాము. మెడికల్ ఆఫీసర్ లు గుర్తించిన తర్వాత మళ్ళీ క్యాన్సర్ పరీక్షలు ఉంటాయి. ఆ తర్వాత తగిన చికిత్స ఉంటుంది.. ప్రాధమిక దశలో గుర్తిస్తే సరైన చికిత్స అందుతుందని తెలిపారు.

## ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

### కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం -ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు

న్యూఢిల్లీ,,**మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

# నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

### ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ -ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు



**అమరావతి,మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది.. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు- కలెక్టర్ల సమావేశం జరగనుంది. పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు- చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి.15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు- అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం-టె-షన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీపీఎల్‌ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు- చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చించనున్నారు.. వీటితో పాటు- నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు..ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్-టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు- ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషణ్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశర చేయనున్నారు...

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ...

**మంత్రి నారా లోకేశ్**
**సమక్షంలో ఒప్పందం**
**ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ**
**ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు**
**ముందుకొచ్చిన జీఎన్ యూ**
**రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న**
**అంతర్జాతీయ విద్యా సంస్థ**




**అమరావతి,మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (%+చీఖ%) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %SEU (GNU%)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్ యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి %GNU% సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో %GNU% బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు.

2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %SEU% జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి పైగా నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జీఎన్ యూ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేటెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది.

ఈ కార్యక్రమంలో జీఎన్ యూ వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్రాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వస్తూనే బీమాను ఎత్తేసింది



**(మొదటి పేజీ తరువాయి)**

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో పంట బీమాను రైతుల హక్కుగా అమలుచేశామని చెప్పారు. రైతు భరోసా నిధులు క్రమం తప్పకుండా అందించామని గుర్తుచేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక పంట బీమాకు మంగళం పాడారని విమర్శించారు. గత ఏడాదికి చెందిన రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా ఆపేసిందని మండిపడ్డారు. రైతు భరోసా కాదు తాము అధికారంలోకి వచ్చాక రైతుకు రూ.26 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు 26 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. 'కళ్లు మూసుకుంటే ఏడాది గడిచిపోయింది. మళ్లీ కళ్లుమూసుకుని తెరిస్తే మూడేళ్లు గడిచిపోతాయి. రైతు సోదరులకు ఒకటే చెబుతున్నా.. మూడేళ్లు ఓపిక పడితే వచ్చేది మన ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఇప్పుడు నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం.

ఇప్పుడు పెండింగ్ లో పెట్టిన నిధులను విడుదల చేస్తాం. ఇన్ పుట్ సబ్సిడీతో పాటు పంట బీమా, రైతు భరోసా నిధులు అందజేస్తాం' అని జగన్ చెప్పారు. ప్రస్తుతం వైసీపీ ప్రతిపక్షంలో ఉందని గుర్తుచేస్తూ.. అయినప్పటికీ పార్టీ తరఫున రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు పంట బీమా డబ్బులు అందించేలా చూస్తామన్నారు. అదేవిధంగా, వైసీపీ తరఫున కూడా ఎంతోకొంత సాయం అందించే ప్రయత్నం చేస్తామని మాజీ సీఎం జగన్ రైతులకు హామీ ఇచ్చారు.

# అభివృద్ధిలో అసమానతలను అరికట్టాలి

## : పన్నులు చెల్లించే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

## చిన్నపాటి సమస్యలపై నెలల తరబడి తిరగాలా? సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు?

**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (రిపబ్లిక్ న్యూస్)**
త్రాగునీరు రోడ్లు కాల్వలు పార్కుల సమస్యపై అధికారులను ప్రశ్నించిన పలు కాలనీల ప్రతినిధులు ఏడాదికి 15% ఇంటి పన్నులు పెంచడంలో.. చెల్లించడం ఆలస్యమైతే వడ్డీ విధించడంలో సమానతలు పాటిస్తూ అభివృద్ధిలో మాత్రం అసమానతలు జరుగుతున్నాయని వాటిని అరికట్టి పన్నులు చెల్లించే నగర ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, పలు కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు ఎండి చాంద్ బాషా, ఎస్ మాణిక్య రెడ్డి, కే వెంకట నర్సు, కమిషనర్ గారిని కోరారు. ఈరోజు ఉదయం త్రాగునీరు పారిశుద్ధ్యం రోడ్లు కాలువల పార్కుల సమస్యలు పరిష్కరించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ఎదుట జరిగిన ధర్నాలో పలు కాలనీల ప్రజలు పాల్గొన్నారు. ధర్నాకు ఎస్ రమణ గౌడ్ అధ్యక్షత వహించారు . అనంతరం కమిషనర్ కు అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలు పై నెలల తరబడి నగరపాలక సంస్థ ఆఫీసు చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలు ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలని కమిషనర్ను ప్రశ్నించారు. 100 మినీ వాహనాలను ఏర్పాటు చేసి నగరంలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి



ప్రజల ఆరోగ్యం కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరారు. కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ నిర్మల్ నగర్ లో నీటి సరఫరా సమయాన్ని ఎందుకు తగ్గిస్తున్నారో విచారణ జరపాలని ఇంజనీర్ కు ఆదేశించారు. బి ఆర్ రెడ్డి కాలనీ, శాంతినగర్ కాలనీ లో మురికి కాలువల నిర్మాణం తొందర్లో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఐదు కాలనీలకు ఉపయోగపడే రిచ్మండ్ కాలనీ వంద అడుగుల రోడ్డు నిర్మాణం పరిశీలిస్తామన్నారు. బాలాజీ నగర్ పార్కు, నీళ్ల ట్యాంకి నిర్వహణ, సుందరయ్య పార్కు నిర్మాణం, టెలికాం నగర్ పార్కు అభివృద్ధి తోపాటు పార్కుల ఆక్రమణలపై, పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ధర్నా






జరుగుతున్న సమయంలో కార్యాలయానికి వచ్చిన నగర మేయర్ బివై రామయ్య వాహనాన్ని నిలిపి ఆయన కూడా వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల నుండి కె మధు, ఎం సాబీర్, ఎన్ పీటర్, బి ప్రభాకర్ రెడ్డి, ఎం యాకోబ్, కే నాగరాజ్, ఎండి యూనుస్,ఎస్ మబ్బుల్, జి శంకర్, కే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు లో ఎస్సీ హాస్టల్ విద్యార్థులపై జరిగిన దాడిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య వినతిపత్రం.

### బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్.

**కర్నూలు ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ప్రీ మెట్రిక్ హాస్టల్ నందు పదవ తరగతి చదువుతున్న కర్నూల్ కు చెందిన మహేష్ అనే పదవ తరగతి విద్యార్థి తోటి ఏడు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులపై వారం క్రితం విచక్షణ రహితంగా దాడి చేయడం పట్ల బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. విద్యార్థులను ఇలా విచక్షణారహితంగా కొట్టడానికి గల కారణాలు ఏవైనప్పటికీ సంబంధిత బాధిత విద్యార్థుల తరఫున బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కలెక్టర్ మనవి చేయునది ఏమనగా సంబంధిత ఘటనపై జిల్లా అధికారి చేత విచారణ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్లో వసతి పొందుతున్నటువంటి విద్యార్థుల రక్షణ బాధ్యతను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించే విధంగా, ఆయా హాస్టల్లో సంబంధిత అధికారులు రాత్రి పూట నిద్ర చేసే విధంగా జిల్లా కలెక్టర్ గా తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము. కర్నూలు షరీఫ్ నగర్ కు చెందిన మహేష్ అనే పదవ తరగతి విద్యార్థి ప్రస్తుతం అక్కడే హాస్టల్ అడ్మిషన్ లేకుండా పాలకుర్తి కి చెందిన స్థానిక నాయకుల



సిఫార్సుతో హాస్టల్ లోనే వసతి పొందుతూ తోటి విద్యార్థుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నాడనీ, వేష భాషలు మిగతా విద్యార్థుల కన్నా భిన్నంగా ఉంటాయని తెలిసింది. అయితే గత వారం 7, 8 వ తరగతి చదువుతున్నటువంటి తోటి విద్యార్థులు తన మాట వినడం లేదని ఆ విద్యార్థుల పై విచక్షణ రహితంగా బెల్టుతో కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. సంబంధిత హాస్టల్ కు ఇన్చార్జి వార్డెన్ గా వ్యవహరిస్తున్న రాముడు గారికి ఈ విషయం చెబితే మీ గొంతు కోస్తానని మహేష్ బాధిత విద్యార్థులను బెదిరించాడని తెలిసింది. అయితే ఈ విషయం నిన్నటి రోజున అనగా 23/03/25 నాడు విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ సందర్శించినప్పుడు బయటికి తెలియడంతో కొందరు విద్యార్థులు మహేష్ అనే విద్యార్థిని సంఘటనపై ఆరా తీసిన తదనంతరం స్థానిక నాయకుల సహకారంతో మహేష్ అనే విద్యార్థిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తోటి విద్యార్థులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. జరిగిన సంఘటనకు సంబంధించినటువంటి వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో విషయం బయటకు తెలిసింది. సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై మరియు జిల్లా సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై నియంతృత్వం వహిస్తూ ఇలాంటి సంఘటనలు గతంలోనూ జరిగినప్పటికీ సమస్యలను బయటకు రాకుండా చేస్తున్నటువంటి జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిసి యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కె. అశోక్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.
వివరణ: ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ నవ్య గారు హామీ ఇవ్వడం జరిగింది.పగడాల ఆనంద్ బాబు,రాష్ట్ర అధ్యక్షుడు,బీసీ స్టూడెంట్ ఫెడరేషన్.

# సమస్యల పరిష్కారానికి ప్రజలు సమయం ఇవ్వాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు ప్రతినిధి మార్చి 24-రిపబ్లిక్ న్యూస్**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రజలు అధికారులకు నిర్దిష్ట సమయం ఇవ్వాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి , ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, సూపరింటెండెంట్ వాజిద్, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**
1. చంద్రమౌళి నగర్ నందు తాగునీటి, రహదారులు, మురుగు కాలువల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు బాలశౌరి, రఘురామయ్య, వంశీ తదితరులు కోరారు.
- ఇలాంటి సమస్యను శ్రీనివాస్ నగర్కి చెందిన




స్థానికుడు నరసింహ బాబు, మెట్రో నగర్కి చెందిన హనీఫ్, రఘు విన్నవించారు.
2. పందిపాడు ఇందిరమ్మ గృహాల్లో మోటార్లు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు పి.రాజు, ధర్మ, అన్వర్ విన్నవించారు.
3. 20వ వార్డు కరీంనగర్, సనత్ నగర్ నందు మురుగు కాలువ నిర్మించాలని సి.యస్.రాజు, ఆర్.ప్రభావతి తదితరులు కోరారు.
4. మారుతి మెగాసిటీ నందు కొంతకాలం క్రితం వేసిన బీటీ రహదారి అధ్వానంగా తయారైందని, మరమ్మతులు చేపట్టాలని స్థానికులు జైపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి కోరారు.
5. రిచ్మండ్ అవెన్యూ నందు పారిశుధ్య పనులను చేపట్టాలని స్థానిక కాలనీవాసుల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటనాయుడు, పవన్ కుమార్, రఘునాథ్, కోటేశ్వరరావు కోరారు.






6. బాలాజీ నగర్ నందు వాటర్ ట్యాంక్ను నింపాలని బాలాజీ నగర్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ప్రతాప్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, తదితరులు విన్నవించారు.
7. డెక్కన్ బిర్యానీ వద్ద రహదారి కన్నా కల్వర్ట్ ఎత్తు తక్కువ ఉండటం కారణంగా, మురుగు నీరు తమ ఇళ్ళ వద్దకు వస్తున్నాయని ఆదిత్య నగర్ వాసులు షఫి, రాఘవరెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు కోరారు.

# జొన్నగిరి గోల్డ్ మైన్స్ పై నిపుణుల సర్వే

**- పత్తికొండ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మైనింగ్ నిపుణుల చేత సర్వే మరియు సుధీర్ఘ చర్చ**
**- సౌత్ ఆఫ్రికా మైనింగ్ కంపెనీ వారి సందర్శన**
**- మైనింగ్ కార్యకలాపాల పైన ఆరా**
**- పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**

**పత్తికొండ ప్రతినిధి మార్చి 24(రిపబ్లిక్ న్యూస్)**
పత్తికొండ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జొన్నగిరి పరిసర ప్రాంతాలలో జియోమైసూర్ కంపెనీ వారు నిర్వహిస్తున్న




గోల్డ్ మైన్స్ ను సౌత్ ఆఫ్రికా నుండి వచ్చిన మైనింగ్ నిపుణుల చేత సర్వే మరియు కంపెనీ అధికారులతో చర్చ నిర్వహించడం జరిగింది. మైనింగ్ కంపెనీ వారి దృష్టికి ప్రజల పలు సమస్యలు తీసుకువెళ్లడం జరిగింది, వారితో సిఎస్ఆర్ పనులు, పర్యావరణ సమస్యలు, ఉద్యోగ అవకాశాలు, లాండ్ లీజు, స్కిల్ డెవలప్మెంట్ తదుపరి అంశాల పైన దీర్ఘమైన చర్చ నిర్వహించడం జరిగింది. కంపెనీ వారికి రెండు నెలలు గడువు ఇచ్చి తెలిపిన సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలి అని కోరడం జరిగింది, లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని లీగల్ గా ముందుకు వెళ్తాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌత్ ఆఫ్రికా మైనింగ్ కంపెనీ నిపుణులు రమేష్, స్థానిక నాయకులు రామకృష్ణ, జగన్, వెంకటేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ కె వి సుబ్బారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు




**కర్నూలు ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్ )**
కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత పారిశ్రామికవేత డాక్టర్ కె వి సుబ్బారెడ్డి నగరానికి చెందిన 17వ వార్డు ప్రజలు వివిధ పార్టీ చెందిన నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాయలసీమ జిల్లాలో ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను, ఆర్థిక చేయూతను అందించిన వ్యక్తి కె వి సుబ్బారెడ్డి మాత్రమే అని వారు కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి ఎంతో సహాయం చేశారని వ్యక్తం చేశారు. సమాజంలో ప్రజలకు సేవ అందించడంలో కెవి సుబ్బారెడ్డి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంటారని అన్నారు. సమాజ సేవ చేస్తూ విద్యాభివృద్ధికి ఎంతో తోడుపడుతున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో 17వ వార్డు ప్రజలు ,అధ్యాపకులు, విద్యార్థులు, నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# సీమ ప్రాజెక్టుల పట్ల వివక్షత వద్దు

### : కొత్తూరు సత్యం




**కర్నూలు ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**
రాయలసీమ వెనుకబాటుతనాన్ని గుర్తించి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త కోరారు సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో ఆయనను కలిసిన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన రాయలసీమ ప్రాంతంలో జీవిస్తున్న ప్రజల జీవితాలు మారడం లేదన్నారు పాలకులు రాయలసీమ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని మాటలకే పరిమితం అవుతున్నారని ఆచరణలో చూపించడం లేదన్నారు రాయలసీమ ప్రాంతంలో చేపట్టాల్సిన ప్రాజెక్టుల గురించి చేపట్టబోయే నూతన ప్రాజెక్టుల గురించి ప్రస్తావించకపోవడం దృష్టి సారించకపోవడం బాధాకర విషయం అన్నారు ఈనాటికి పశ్చిమ ప్రాంతంలో వలసలకు పోతున్నారని గ్రామాలన్నీ బోసిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వృధాగా పోతున్న వర్షపు నీటిని బంధించలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని గత ప్రభుత్వం ప్రాజెక్టులపై దృష్టి సారించకపోవడం ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టుల మీద దృష్టి పెట్టకపోవడం కూడా శోచనీయమన్నారు గుండ్రేవుల రిజర్వాయర్ వల్ల 20 టీఎంసీ సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్ పై దృష్టి సారించి సాగునీరు త్రాగునీరు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ప్రాంతాల మధ్య విభేదాలకు తావు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక మీద తెలంగాణ కర్ణాటక ముఖ్యమంత్రితో సమావేశమై ఉండేవల రిజర్వాయర్ కు ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కోరారు

# చిన్నారులపై పాశవికంగా దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### హాస్టల్ వార్డెన్ ను డిస్మిస్ ఫ్రమ్ సర్వీస్ చేయాలి

### .పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్.

కర్నూలు ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్ :)
కర్నూలు జిల్లాలో కోడుమూరు ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో ఆరో తరగతి విద్యార్థిని అక్కడ సీనియర్ గా ఉన్న 9వ తరగతి విద్యార్థి బెల్టుతో చితకబాదుతు గాయాలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ డిమాండ్ చేశారు అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో వార్డెన్ నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి దాడి జరిగిందని అన్నారు. హాస్టల్ వార్డెన్ విధులకు సరిగ్గా



హాజరు కాక విద్యార్థులను ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించాలని అక్కడున్న సీనియర్లను లీడర్లుగా ఉంచి చిన్నారుల విద్యార్థులపై దాడికి కారణమయ్యారని అన్నారు. కావున తక్షణమే స్పందించి విద్యార్థులను కొట్టిన వారిపై చర్యలు తీసుకొని హాస్టల్ వార్డెన్ డిస్మిస్ ఫ్రమ్ సర్వీస్ చేయాలని డిమాండ్ చేశారు

# బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్ కలిసిన కర్నూలు మోర్చా నాయకులు

**కర్నూలు ప్రతినిధి మార్చి 24(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లాకు విచ్చేసిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్ కలిసిన కర్నూలు మోర్చ బిజెపి నాయకులు అనంతరం నగరూరు రాఘవేంద్ర బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆఫీసులో పలు అంశాలపై



చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు, చామకూర వీరప్ప, మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఓ బి సి మోర్చా కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్టాల లక్ష్మణ్ నాయుడు, బాలకృష్ణ, శారద కుమారి, ఏపీ పద్మశాలి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు పి నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ కళాశాలలో గ్రామీణ సాధికారిక పై అవగాహన సదస్సు






కర్నూలు ప్రతినిధి మార్చి 24 ( రిపబ్లిక్ న్యూస్)
గ్రామీణ సాధికారత ఉపాధి అవకాశాల కల్పన అనే అంశంపై కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఆర్థిక ఆధ్యాపకులచే సెమినార్ నిర్వహించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ న్యూఢిల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈసదస్సులో వక్తలు చర్చించారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్టం దేశం అభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు. మహిళలకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసినట్లు మిగిలిన రంగాలకు వర్తింపజేస్తే అందరి ఆదాయాలు పెరిగి సంపద సృష్టించ వచ్చని డాక్టర్. చంద్రశేఖర్ రావు తెలిపారు. ఈకార్యక్రమం రెండు రోజుల పాటు కొనసాగనుంది. ఈసదస్సుకు ఉత్తరాఖండ్, పాండిచ్చేరి, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి ప్రొఫెసర్లు వచ్చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్. కట్టా వెంకటేశ్వర్లు పాల్గొనగా ఆయనతో పాటుడాక్టర్. వీవీ.సుబ్రమణ్య కుమార్. డాక్టర్. చంద్రశేఖర్ రావు. ఎల్లాస్వామి.విజయ్ కుమార్, శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్


# ప్రభుత్వ వసతి గృహాలా ? ఇతరలకు గెస్ట్ హౌస్ లా ?

- రెండు సంవత్సరాలుగా కాస్మోటిక్ డబ్బులు చెల్లించని దారుణం
- చెత్త,చెదారం,దుర్గాంధాల మధ్యలో జీవనం
- విద్యార్థులు పిర్యాదు చేసిన పట్టించుకోని వార్డెన్ లు
- సమస్యలు పరిష్కరించాలని ఉన్నతాధికారులకు వేడుకోలు





**కర్నూలు ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రభుత్వ వసతి గృహాలు విద్యార్థుల పట్ల శాపంగా మారుతున్నాయి.వసతి గృహాల్లో అరకొర వసతులతో పాటు ఎటు చూసినా చెత్త,చెదారం,దుర్గంధం దర్శనమిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితిలో తమ చదువుకు ఆటంకం కలుగుతోందని విద్యార్థులు బహిరంగంగా విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది.తమ ఆవేదనను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆందోళన చెందుతున్నారు.కర్నూలు నగరంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో జరుగుతున్న వ్యవహారాలను విద్యార్థులు ఆంధ్రప్రభతో పంచుకున్నారు.కర్నూలు నగరంలోని ఒక వసతి గృహం పరిశీలిస్తే భయంకరమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.ఒకే భవనంలో రెండు వసతి గృహాలు.వాటికీ సంబందించిన బోర్డులు ప్రదర్శించడంలో సైతం వార్డెన్ ల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది.మరోవైపు రెండు వసతి గృహాలకు ఒకే కిచెన్, అంతేకాకుండా ఆ కిచెన్ కు సరైన వంట సామాగ్రి కూడా లేదని విద్యార్థులు వాపోతున్నారు.<sup></sup>ండింటికి ఒకే ఆఫీస్ రూమ్.దీంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని చెపుతున్నారు. దీనికి సంబంధిత అధికారి ఎఎస్ డబ్ల్యూఓ ప్రధానం కారణం అని ఆరోపిస్తున్నారు. ఎఎస్ డబ్ల్యూఓ నిర్ణయం సరైందికాదని విమర్శిస్తున్నారు. గతంలో నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతంలో ప్రశాంతంగా వసతి గృహం నిర్వహణ జరుతుండేది.కాని తమ కమిషన్ల కోసం నెంబర్ వన్ కాలేజీ,బాలుర వసతి గృహాన్ని కొత్తబస్టాండ్,మార్కెట్ యార్డ్ ప్రాంతానికి తరలించడం జరిగింది.ఇక్కడి వసతి గృహంలో సరైన వసతులు కల్పించకుండా నరకం చూపిస్తున్నారని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇక వార్డెన్ ల వ్యవహారాలు పరిశీలస్తే వసతిగృహాలలోకి ఇతర వ్యక్తులను పిలిపించుకొని గంటల తరబడి మంతనాలు సాగించడం, వారికీ రాత్రి బస కల్పించడం ద్వారా గెస్ట్ హౌస్ లుగా మారుస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వసతి గృహంలోని విద్యార్థులు బి.క్యాంప్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఫర్ మెన్ కళాశాలల్లో చదువుతున్నారు. వీరికి ప్రస్తుతం అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు.నెంబర్ వన్ హెచ్ డబ్ల్యూ ఓ జి.సుంకన్న ఓర్వకల్ బాలుర వసతి గృహం ఇంచార్జిగా ఉన్నారని, ఇక్కడ విధులకు హాజరు కాకపోవడంతో తమకు అందించాల్సిన సౌకర్యాలు, మెనూ పట్ల నిర్లక్ష్యం వ వి ా స ు ్త న ా ్న ం ని మండిపడుతున్నారు. అదేవిదంగా గత రెండు సంవత్సరాలుగా కాస్మోటిక్ డబ్బులు కూడా ఇవ్వడం లేదు. వసతిగృహంలోని కిచెన్,మరుగుదొడ్లు దుర్బరంగా ఉన్నాయని,కనీస శుభ్రత పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మడుతున్నారని పేర్కొంటున్నారు. మరొక వార్డెన్ వెంకటరెడ్డి, వీరు ఇరువురిపై పలుమార్లు నెంబర్ 1,నెంబర్ 2 విద్యార్థులు అధికారులకు పిర్యాదు చేసినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.గతంలో కళాశాల బాలికల వసతి గృహంలో విద్యార్థినిలు మద్యం సేవించి, అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి.ఈ విషయాన్నీ వార్డెన్ లు ఎఎస్డబ్ల్యూఓ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం బాధాకరం. ఇలాంటి వాతావరణంలో వసతిగృహాల్లోని దుశ్చర్యలకు బలవుతున్నామని తెలిపారు.కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వసతిగృహలపై ప్రత్యేక విచారణ జరిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ విద్యార్థులు కోరుతున్నారు.






## విద్యార్థులకి బయట వ్యక్తుల నుంచి హాని ఉంది.

**సాయి ఉదయ్,ఎస్ ఎఫ్ ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు**

కర్నూలు నగరంలోని ఎస్సీ సంక్షేమ వసతిగృహంలో వార్డెన్ విధి నిర్వహణలోపం వల్ల పరిస్థితి దుర్భరంగా మారింది.మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం లేదు.పలుమార్లు చెప్పినా వార్డెన్ పట్టించుకోవడం లేదు. వసతిగృహలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం సరైందికాదు. ఎఎస్ డబ్ల్యూ ఓ అండదండలతోనే వార్డెన్ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వసతిగృహాల్లో బయటి వ్యక్తులకు వసతి కల్పించడం వల్ల విద్యార్థులకు హానీ ఉంది.ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఎస్సీ బాలుర సంక్షేమ హాస్టల్లో పర్యవేక్షణ చేసి వాస్తవ పరిస్థితులను విద్యార్థుల ద్వారా తెలుసుకోవాలి, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్,ఎఎస్ డబ్ల్యూఓ లపై కఠినచర్యలు తీసుకోవాలి.వసతిగృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి.

## ఐ ఎస్ కె వో పరీక్షలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు ప్రతినిధి మార్చి 2 4 రిపబ్లిక్ న్యూస్**




కౌన్సిల్ ఫర్ న్యూట్రింగ్ అకాడమిక్ పొటెన్షియల్ ఇన్ స్టూడెంట్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ నాలెడ్జ్ ఆర్గనైజేషన్ (ఐ ఎస్ కె వో) పరీక్షలో స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా స్తాయిలో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు.స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష ఆదేశాల మేరకు సోమవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపల్ పాల్గొని మాట్లాడారు. ఐ ఎస్ కె వో పరీక్షలో సబ్జెక్టు లపై ప్రశ్నలు,ప్రపంచం, చరిత్ర, సాంస్కృతి, ఇతర అంశాల గురించిజనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ప్రస్తావించారు అన్నారు. అందులో పాల్గొన్న విద్యార్థులు అర్హత సాధించి నెక్స్ట్ లెవెల్ కు స్థానం పొందగా, ఆల్ ఇండియా స్థాయిలో చాకలి అరవింద్(3ర్యాంకు), దూదెకుల సాదియా(15), కుశ్వంత్(18), అభయ్ రామ్(23) ర్యాంకులు కైవసం చేసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సంస్థ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తారన్నారు. కార్యక్రమంలో ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘణంగా నిర్వహిద్దాం

**జిల్లా టిడిపి నాయకులకు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపు"**

**కర్నూలు ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డా.. శ్రీ నందమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీని 1982 మార్చీ 29న తెలుగుదేశంపార్టీ స్థాపించారనీ, వారు స్థాపించిన పార్టీ 42 సంవత్సరములు పూర్తిచేసుకొని 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా తేది 29-03-2025న తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించవలసినదిగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి . నారా లోకేష్ , పార్టీ రాష్ట్ర అధ్యక్షులు , పల్లా శ్రీనివాసరావు ,జిల్లా పార్టీని ఆదేశించియున్నారనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీకి ఏ ప్రాంతీయ పార్టీకి లేనటువంటి చరిత్ర ఉ ందనీ, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అనునిత్యం ప్రజలకోసం పాటుపడింది ఒక్క తెలుగుదేశంపార్టీనేననీ రామారావు తర్వాత పార్టీ భాద్యతలు తీసుకున్న నారా చంద్రబాబునాయుడు పార్టీని క్రిందిస్థాయి నుండి పటిష్టం చేశారనీ, ఏ పార్టీకి లేని విధంగకా పార్టీకి కార్యకర్తలు, అభిమానులున్నారని పార్టీని క్రమశిక్షణకు మారు పేరుగా తయారు చేశారనీ తెలిపారు. మార్చీ 29న కర్నూలు జిల్లాలోని తెలుగుదేశంపార్టీకి చెందిన మంత్రులు, శాసనసభ్యులు, ఇన్చార్జీలు, పార్లమెంట్ సభ్యులు, మీ పరిధిలో గ్రామస్థాయి నుండి పార్టీ వ్యవస్థాక దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగ వాతవరణంలో జరుపవలసినదిగా ఈ సందర్భంగా సూచిస్తున్నాను.

## రైతుల అనుమతి లేకుండా పైపులైను వేయడం ఎంతవరకు సమంజసం

**రైతులంటే అంత అలుసా -ఇదేనా రైతు ప్రభుత్వం -రైతులతో వెంటనే సమావేశం జరపాలి**

**ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్.**

**కర్నూలు ప్రతినిధి మార్చి 24 రిపబ్లిక్ న్యూస్**

ఓర్వకల్లు పారిశ్రామిక వాడ కోసం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి రైతుల అనుమతి తీసుకోకుండా పైప్ లైన్ వేయడం ఎంతవరకు సమంజసం అని తక్షణమే ఇప్పటికైనా రైతులతో సమావేశం జరిపి వారికుండే సందేహాలను నివృత్తి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. వాటర్ సప్లై స్కీమ్ కింద పైపులైను ముచ్చుమర్రి నుండి ఓర్వకలు వరకు ఏమాత్రం రైతులతో సంప్రదించకుండా రైతులకు ఉన్న సమస్యలు నివృత్తి చేయకుండా ఏకపక్షంగా బలవంతంగా రైతుల పొలాల్లో పెద్ద పెద్ద గుంతలు తీసి (ట్రెంచ్ లు) పైప్ లైన్ వేయడం రైతులంటే అంత అలుసా అని తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ప్రజా సమస్యల ప్రజా వేదిక లో రామకృష్ణ మరియు రైతులు జాయింట్ కలెక్టర్ నవ్య గారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఏదైనా ప్రాజెక్టు కొరకు రైతుల దగ్గర భూములు తీసుకున్న సందర్భంగా రైతులతో సమావేశం జరిపి వాళ్లకు ఉండేటువంటి అనుమానాలు నివృత్తి చేసి తగిన నష్టపరిహారం చెల్లించి నా తర్వాతనే పనులు ప్రారంభిస్తారు కానీ ఇక్కడ మాత్రం దానికి భిన్నంగా రైతులతో ఏమాత్రం మాట్లాడకుండా వారికి



ఉండే అనుమానాలు నివృత్తి చేయకుండా ఒక్క పైసా నష్టపరిహారం చెల్లించకుండా పొలాలు పనికి రాకుండా చేసి ఒక్కొక్క రైతుకు వారు చదును చేసుకునే దానికోసం సుమారు 60 నుంచి 70 వేల దాకా ఖర్చు చేసుకోవాల్సినటువంటి దుర్గతి తెచ్చారు ఇదేనా రైతు ప్రభుత్వం అంటే అని ఆయన నిలదీశారు ఎక్కడైతే పైపులైన్ కోసం గుంతలు తీశారు అక్కడ పంట సాగులోకి రావాలంటే సుమారు 15 సంవత్సరాలు పడుతుంది అని ఆయన చెప్పారు ఇట్లాంటి పరిస్థితులలో భూసేకరణ అధికారి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని కార్పొరేట్ సంస్థలైన గోయంక వారికి తదితర సంస్థల వారికి రైతుల ప్రమేయం లేకుండా భూములు కట్టబెట్టడం ఎంతవరకు సబబు అని ఆయన అన్నారు నోరులేని రైతులని ఆ చట్టం ఈ చట్టం అడగాల్సిన అవసరం లేదని చెప్పడం అంటే జబర్దస్త్ తప్ప మరొకటి కాదు ఇప్పటికే రైతులు పంటలు లేక ధరలు లేక పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అభివృద్ధి అనే సాటును రైతులను అన్యాయం చేయడం తగదని అన్నారు పైప్ లైన్ కోసం తీసిన గుంతలలో ఒక ఆవు ఒక మనిషి చనిపోయాడు దీనికి బాధ్యత ఎవరిది అని ఆయన ప్రశ్నించారు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం భూసేకరణ అధికారి వైఫల్యం ఉన్నతాధికారుల జోక్యం లేకపోవడం వలన ఇటువంటి జరగరాని సంఘటనలు జరిగాయని తెలిపారు ఒక సందర్భంలో జాయింట్ కలెక్టర్ నవ్య గారితో రైతులకు న్యాయం జరగాలని వాగ్వాదానికి దిగారు. జాయింట్ కలెక్టర్ పోలీసులను పిలిపించి రామకృష్ణను తీసుకోండి పురమాయించింది. ఇప్పటికైనా రైతుల గొంతు కోయడం మానేసేసి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన పూనుకుంటామని న్యాయస్థానాన్ని సంప్రదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మధు దేవిపుత్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

కర్నూలు, ప్రతినిధి మార్చి 24(రిపబ్లిక్ న్యూస్) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 94 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ‰% జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 94 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ‰% క్రిష్ణ వర్ష పొదుపు సంఘంలో రూ. 8 లక్షలు తీసుకొన్నాము. ప్రతి నెల కంతులు కట్టించుకున్నారు. పొదుపు సంఘంలోని లీడర్లైన సభ్యులు బ్యాంకు కు డబ్బులు కట్టకుండా మోసం చేశారని బ్యాంకు నుండి నోటిసులు వచ్చాయని కర్నూలు, నిర్మల్ నగర్ కు చెందిన పల్లవి, రషీద, విజయలక్ష్మీ మరియు ఇతర సభ్యులు ఫిర్యాదు



చేశారు. నా పెద్ద కుమారుడు ఇల్లురాసి ఇవ్వాలని, ఇంటి, కుళాయి పన్నులు కట్టకుండా ఇంటి పట్టాలు తీసుకెళ్ళి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, కోత్తపేటకు చెందిన సుంకులమ్మ ఫిర్యాదు చేశారు. పట్టాభిరామయ్య కుటుంబఅవసరాల కోసం డబ్బులు తీసుకోని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు , సంతోషనగర్ కు చెందిన రహీంబీ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

## స్వార్థం కోసమే నా తప్పుడు ఆరోపణలు

**: ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు**

అమరావతి,మార్చి 24(రిపబ్లిక్ న్యూస్) మాజీ మంత్రి విడదల రజిని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మావాళ్ళకు ఒక న్యాయం, బయటివారికి ఒక న్యాయం ఉండదని అన్నారు. ఫోన్ డేటా, భూముల విషయాలపై ఆరోపణలు చేశారని, 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఆంధ్రప్రదేశ్లో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, తమ వైపు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని అధిక ధర చెల్లించి భూమిని పొందామని తెలిపారు. ఇదంతా రజినీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసునని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారని అన్నారు.

# ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్ లో స్థిరపడండి

## జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య







కర్నూలు, ప్రతినిధి మార్చి 24(రిపబ్లిక్ న్యూస్)
ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి, భవిష్యత్ లో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 13 ల్యాప్ టాప్ లను, 12 సెల్ ఫోన్లను జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతుల కొరకు 13 ల్యాప్ టాప్ లను ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా ఇంటర్మీడియట్ కోర్సు పూర్తి చేసిన 12 మంది విభిన్న ప్రతిభావంతులకు సెల్ ఫోన్లను అందజేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ల్యాప్ టాప్ దాదాపుగా 58 వేల రూపాయలు ఉంటుందన్నారు.. విద్యార్థులు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్ లను వినియోగించుకుని వారి ప్రొఫెషనల్ కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థానంలో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు సూచించారు%ా% జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు ల్యాప్ టాప్ లను అందజేస్తూ ఎక్కడ చదువుతున్నారు. ఏమి చదువుతున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.. బాగా చదువుకోవాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు ఎస్సి హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

**: ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గౌడ్**

**-హాస్టల్ ఆ సంఘటన..అధికారుల పర్యవేక్షణ లోపమే..!**



**కర్నూలు ప్రతినిధి మార్చి 24 రిపబ్లిక్ న్యూస్**
కోడుమూరులోని ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులపై జరిగిన దాడి ఉన్నత అధికారుల పర్యవేక్షణలో లోపమే,వారి నిర్లక్ష్యమే కారణమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములుగౌడ్ ఆరోపించారు. కోడుమూరు ఎస్సీ హాస్టల్లో 10వ తరగతి విద్యార్థి తోటి 7,8వ తరగతి విద్యార్థులను చితకబాదిన సంఘటనకు బాధ్యునిగా చేస్తూ వార్డెన్ రాముడు తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు.గత కొద్ది రోజుల కింద విద్యార్థులపై దాడి జరిగిందని తెలిసినా కూడా అక్కడ ఉన్న అధికారులు జరిగిన సంఘటనపై విచారణ చేయకుండా తాత్సరం చేయడం దారుణమన్నారు.సోషల్ మీడియాలో వారం రోజుల కిందట జరిగిన సంఘటనపై వైరల్ కావడంతో అధికారులు అందరూ ఉరుకులు, పరుగులు పెట్టి విచారణ చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలో చాలా చోట్ల వసతి గృహలలో ఇలాంటివి అనేక సంఘటనలు జరుగుతున్న కూడా, పర్యవేక్షణ చేయని అధికారులు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తారని ఏద్దేవా చేశారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు వసతిగృహలను వారానికి ఒకసారి తనిఖీ చేసి,వీలైతే రాత్రిబస చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని కోరారు.అప్పుడే వసతి గృహాలు బాగుపడతాయాని,ఇలా సంఘటనలు జరిగినప్పుడు స్పందిస్తే ఇలానే ఉంటాయాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటనపై తక్షణమే వార్డెన్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామని,లేనిచో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి,ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.ం

# క్రికెట్ బెట్టింగ్ జోలికెళితే కఠిన చర్యలు తప్పవు

**క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం మాత్రమే చూడాలే తప్పా... కుటుంబాలలో విషాదం నింపేలా ఉండకూడదు**

**ఐపిఎల్ క్రికెట్ 2025 జరుగుచున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



నంద్యాల క్రైం, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్): అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని సోమవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు. ఐపిఎల్ క్రికెట్ 2025 జరుగుచున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. ఏపి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతుంట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాలపడిన వారిపై, అనుమానితుల పై నిఘా ఉంచామన్నారు.ఆన్ లైన్, ఆఫ్లైను ద్వారా బెట్టింగ్ కు పాల్పడిన, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 100/112కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తెరగాలని, కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బ్రతకాలని, బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు.

# బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ కోసం అనుమతి ఇవ్వండి



**హెూళగుంద:: ప్రతినిధి మార్చి 24 రిపబ్లిక్ న్యూస్**
హొళగుంద, ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హొళగుంద మండలం లింగంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ కోసం మాల మహానాడు అద్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మలమహా డివిజన్ అధ్యక్షుడు ఎం వెంకటరాముడు తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మండలం ప్రధాన కార్యదర్శి ఎం ఈరన్న సీనియర్ అడ్వకేట్ ఎం చంద్రశేఖర్ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జై భీమ్ సాయిరాం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 62 ఫిర్యాదులు

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**






**నంద్యాల క్రైం, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 62 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, సివిల్ తగాదాలు,అత్తారింటి వేధింపులు, మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి.ఆర్.ఎస్. ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి ఆల్ఫోన్స్ , జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం

**- డాక్టర్ సవిత, డాక్టర్ భావన**




వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్ సవిత

బండి ఆత్మకూరు, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):- క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైద్యాధికారులు డాక్టర్ భావన డాక్టర్ సవితలు సూచించారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. బండి ఆత్మకూరు ఆరోగ్య కేంద్ర పరిధిలో 22 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికి క్రమం తప్పకుండా మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా దగ్గు,ఆయాసంతో బాధపడుతున్న వారు ఎవరైనా ఉంటే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దకు వెళ్లి గల పరీక్ష చేయించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వేరువేరుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిరసన



తహశీల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకుల దృశ్యం

బండి ఆత్మకూరు, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):- పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఎం నాయకులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సోమవారం ధర్నా నిర్వహించి తహసిల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు దేవిడ్, మండల నాయకులు సుబ్బరాయుడు, రాజు, కుళాయి స్వామి, రామచంద్రుడు, లుమాట్లాడుతూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 18 వరకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు.పక్క గృహాలు, రోడ్లు, డ్రైనేజీ , మంచినీరు, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు అందక అవస్థలు పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. వాటితో పాటు దళితులకు స్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంకా ఆరోగ్యశ్రీ కార్డులు, పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యుత్తు తదితర సమస్యలతో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి తహసిల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సెంట్లు ఇంటి స్థలం, ఐదు లక్షల పక్కా గృహాలు నిర్మాణం వంటి హామీలు ప్రకటించారన్నారు. ఇంత వరకు ఈ సమస్యలపై ఊసే ఎత్తలేదని ఆరోపించారు. పక్కా గృహాలు నిర్మించుకోవడానికి రెండు లక్షల 50 వేలు మాత్రమే ఇస్తామని మేము నిర్మించలేము అని ప్రకటించడం జరిగింది. అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ అనేక రకాల పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు.పై సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వ భూములు ఎక్కడున్నా పేదలతో ఆక్రమించుకొని ఇల్లు వేస్తామని హెచ్చరించారు. ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు

**హత్య కేసులో నిందితుల అరెస్టు - వివరాలు వెల్లడించిన ఏఎస్పిమంద జావలి ఆల్ఫోన్స్**



వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పి మంద జావలి ఆల్ఫోన్స్

బండి ఆత్మకూరు, మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):- బండి అత్మకూరు మండలంలో ఈనెల 22 జరిగిన హత్య కేసును పోలీసులు 48 గంటల్లో చేదించారు. లింగాపురం గ్రామానికి చెందిన నంద్యాల సుధాకర్ రెడ్డిని నరికి చంపిన హత్య కేసులో నలుగురు ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. వారి వద్ద నుంచి రెండు వేటకొడవళ్ళు,నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.హత్యకు ఆరు సెంట్ల స్థల వివాదమే హత్యకు కారణంగా పోలీసుల నిర్ధారించారు. హత్య కేసుకు సంబంధించిన వివరాలను ఏఎస్పి మంద జావలి ఆల్ఫోన్స్ నంద్యాల రూరల్ రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్, మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డిలతో కలిసి నంద్యాల రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం లింగాపురం గ్రామానికి చెందిన నంద్యాల సుధాకర్ రెడ్డి హత్య కేసులో నిందితులు గుర్రాల రామస్వామి ఆయన కుమారులు గుర్రాల శివన్న, గుర్రాల తిరుపాలు, గుర్రాల లక్ష్మన్నలు బండి ఆత్మకూరు మండలంలోని పెద్ద దేవళాపురం గ్రామ శివారులో గల ఏకశిలా అభయాంజనేయ స్వామి గుడి దగ్గరలో ఉన్న రోడ్ పక్కనే ఉన్న నీళ్ళ టాంక్ వద్ద దాక్కున్నట్లు రాబడిన సమాచారం మేరకు సీఐ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పోలీసులు అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా హత్యకు గల కారణాలు 2015వ సంవత్సరం నుంచి సదరు ముద్దాయిలకు, హత్య కావడిన నంద్యాల సుధాకర్ రెడ్డి ఇంటి వెనుకల వున్న ఆరు సెంట్ల ఇంటి స్థలము విషయములో మనస్పర్థలు వున్నాయన్నారు. దీంతో నంద్యాల సుధాకర్ రెడ్డి ముద్దాయిల పై సివిల్ కోర్టుకు వెళ్లాడన్నారు. అయితే కోర్టులో నంద్యాల సుధాకర్ రెడ్డికి అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ఆ తర్వాత కోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఆ స్థలమును కొలత వేసి నంద్యాల సుధాకర్ రెడ్డికి హద్దులు చూపించి బండలు కూడ పాతించి మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డికు స్థలం అప్పగించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. ముద్దాయిలకు స్థలము లేదని నిర్ధారించారన్నారు.కోర్టుకు వెళ్ళినా, ప్రభుత్వ అధికారులను కలిసినా, ప్రతిసారి మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డికి అనుకూలంగా తీర్పు వస్తున్నందున, ఆ స్థలము ముద్దాయిలకు రావాలంటే సుధాకర్ రెడ్డిని అడ్డుతొలగించుకోవాలని ముద్దాయిలు నిర్ణయించుకొని, సుధాకర్ రెడ్డిని చంపేందుకు పథకం వేసుకున్నారు. ఇందులో భాగంగా నారాయణపురం రోడ్ లోనీ ఉన్న తన పొలమునకు వచ్చి వెళ్ళే సమయము తెలుసుకొని నలుగురు ముద్దాయిలు ఒక రోజు ముందే రెక్కి నిర్వహించారు. ఈ క్రమంలో ఈనెల 22న ఉదయం 6 గంటలప్పుడు మృతుడి యొక్క కదలికలను ముద్దాయి-4 లక్ష్మన్న మిగతా ముగ్గురు ముద్దాయిలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాడు.సదరు ముగ్గురు ముద్దాయిలు (ఏ-1 నుండి ఏ-3) కలిసి వారి మోటార్ సైకిల్ నంబర్ ఏపి 39 క్యూ 3520 బైక్ పై బొగ్గుల కాలువ, అలుగు వంక చేరుకొని సుధాకర్ రెడ్డి కోసం మాటు వేసి ఉన్నారు.సుమారు ఉదయము 08.00 గంటలకు మృతుడు తన భార్యతో కలిసి పై స్థలమునకు రాగానే ముగ్గురు ముద్దాయిలు పొదల నుండి బయటకు వచ్చి, మోటార్ సైకల్ ను ఆపి సుధాకర్ రెడ్డి బార్యను ప్రక్కకు నెట్టి కొడకా మాకు స్థలము రానివ్వకుండా అడ్డుపడుతున్నావని ఇప్పుడు నిన్ను చంపితే స్థలం మాదవుతుందని మోటార్ సైకల్ పై వున్న సుధాకర్ రెడ్డిని, తిరుపాలు, శివ,రామస్వామిలు వేటకుడవలతో విచక్షణారహితంగా తన మోటార్ సైకిల్ పై నరకగా, సుధాకర్ రెడ్డి అక్కడే చనిపోయాడని తెలిపారు. జిల్లా ఎస్పీ అదిరాసింగ్ రానా ఆదేశానుసారం 48 గంటల్లో కేసు ఛేదించి నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని ఏఎస్పి తెలిపారు.కేసు చేధనలో చురుకుగా వ్యవహరించిన సీఐ శ్రీనివాసుల రెడ్డి,బండి ఆత్మకూరు యస్.ఐ, యం.జగన్ మోహన్, మహానంది యస్.ఐ రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది -షేక్ షా వలి, అన్వరుళ్ళ, సూర్య నారాయణ, శివానంద్, కిషోర్, అమీర్, హరినాథ్, శేఖర్, దుర్గా ప్రసాద్, నారాయణ స్వామి, సురేష్ బాబు, వెంకట స్వామి, హెూమ్ గార్డ్స్ సుభాన్, జనార్ధన్, శంకర్లను ఈ కేసులో ఐటి కోర్ టీం సభ్యులు మధు, శేఖర్ లను అభినందిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. అంతేకాకుండా వీరికి రివార్డులకు సిఫారసు చేస్తున్నట్లు చెప్పారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్లైయింగ్ స్క్వాడ్



మండల విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు

బండి ఆత్మకూరు,మార్చి 24, (రిపబ్లిక్ న్యూస్):- పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. ఫ్లయింగ్ స్పాట్ సభ్యులైన బేతంచెర్ల డిప్యూటీ తహసిల్దార్ మారుతి,డిసిఈబి సెక్రెటరీ గంగుల శ్రీనివాసరెడ్డిలు సోమవారం పరీక్ష ప్రారంభాని కంటే ముందుగానే మండలానికి చేరుకొని పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన ప్రశ్నపత్రాలను పరిశీలించడం జరిగింది. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూలు ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అక్కడ వసతి సదుపాయాలను పరిశీలించి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసే విధానాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో ఆయా పరీక్ష కేంద్రాల పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్లతో మాట్లాడి వివరాలడి తెలుసుకున్నారు.వారితో పాటు మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డిలు ఉన్నారు. కాగా పదో తరగతి పరీక్షలకు 540 మంది విద్యార్థులకు గాను 525 మంది హాజరయ్యారు. 15 మంది గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No./2023/87888

మంగళవారం 25 మార్చి 2025

# కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ని కలిసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు

**ఇచ్చోడ ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్)**



కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ని హైదరాబాదులో వారి నివాసంలో ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది 30 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్న దండోరా ఉద్యమానికి మొదటి నుండి అండగా ఉండి కేంద్ర పెద్దలను ఒప్పించి మెప్పించి సుప్రీంకోర్టు ద్వారా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించెల ప్రత్యేక చొరవ తీసుకొని వర్గీకరణ సాధించేంతవరకు కొండంత అండగా నిలబడ్డ గౌరవ కిషన్ రెడ్డి గారిని వారి సేవలను కొనియాడుతూ వారికి శాలువాతో సత్కారం చేయబోగ దానికి ప్రతి స్పందనగా గౌరవ కిషన్ రెడ్డి గారు చిరునవ్వుతో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి జాతి నిరసన గలాన్ని దేశ ప్రధానమంత్రి వర్యులకు తెలిసే విధంగా 3.

జూలై 2022 నాడు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో కమిట్మెంట్ తో జాతి లక్ష్యం కోసం ప్రాణ త్యాగాలకు సైతం వెనకడువేయని నీ ధైర్యం గొప్పది నీ పైన ఆరోజు జరిగిన కార్యకర్తల దాడిలో పక్కటెముకలు ప్యాక్చర్ ఆయన సంగతి నాకు గుర్తుంది ఈ అంశం కేంద్ర పెద్దల దృష్టికి తీసుకుపోయాను అలాగే ఈ విషయం మందకృష్ణ మాదిగ గారు పదే పదే నా దృష్టికి తీసుకొచ్చారు చాలా బాధపడ్డారు సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటంలో నీ యొక్క నిబద్ధతకు గొప్పది కావున నేనే నీకు సత్కారం చేస్తాను అని శాలువతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునికి సత్కరించడం జరిగింది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారి అడుగుజాడల్లో నడుస్తూ పేద అణగారిన వర్గాల సమస్యలపై ముందుకు సాగాలని నా ఆశీర్వాదం భవిష్యత్తులో ఎల్లప్పుడూ మీకు ఉంటదని అభినందించడం జరిగింది.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

ఆదిలాబాద్ జిల్లా మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్):–

గత తొమ్మిది సంవత్సరాలుగా మర్లపెల్లి గ్రామంలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెల్లిన ఉపాధ్యాయురాలు సవిత మేడం కు మర్లపెల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో సవిత మేడం మాట్లాడుతూ మర్లపల్లి స్కూల్ని విడిచి వెళ్లాలంటే చాలా బాధగా అనిపించింది కాకపోతే వీధి నిర్వహణలో తప్పదు అని మాట్లాడుతూ మర్లపెల్లి గ్రామం తో ఉన్న సన్నిహిత సంబంధం ఎప్పుడు మర్చిపోనని అన్నారు.మరల అవకాశం ఉంటే ఈ గ్రామంలో నాకు పోస్టింగ్ రావాలని కోరుకుంటున్నాను అని చెప్పడం జరిగింది. సవితా మేడంని చూసి పిల్లలు చాలా భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకొని మేడం మీరు మళ్లీ మా స్కూల్ కి వస్తే బాగుంటుంది అని పిల్లలంతా కన్నీరు పెట్టుకోవడం జరిగింది. గ్రామస్తులంతా శాలువాతో సత్కరించి సవిత మేడం కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అస్ఫరున్నిసా బేగం,ఉపాధ్యాయులు రవి, శిరీన్, ప్రవీణ్. గ్రామస్తులు రామస్వామి, లాడేవార్ తుకారం,సిందే రమేష్,తలంపుల రమేష్,సంజీవ్ నాన బాబు,స్కూల్ చైర్మన్,విమల, విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# ఢిల్లీకి చేరుకున్న రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులకు అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో ముఖ్యమంత్రి సహా పలువురు నేతలు ఢిల్లీకి చేరుకున్నారు.

తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోర్ కమిటీ నేతలు కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారని సమాచారం.

# జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు వినతి

హైదరాబాద్,మార్చి 24(రిపబ్లిక్ న్యూస్) సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

# బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

హైదరాబాద్,మార్చి 24(రిపబ్లిక్ న్యూస్) సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

# ప్రజలకు మంచి పోలీసు సేవలను అందించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి.**

**ప్రజలతో సత్సంబంధాలను మరింత మెరుగుపరచుకోవాలి**

**ప్రతి ఒక్క పోలీసు కు పోలీస్ క్రమశిక్షణ తప్పనిసరి.**

**జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి**

**జిల్లా వ్యాప్తంగా "పోలీసు మీకోసం" కార్యక్రమాలను నిర్వహించాలి**

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని తిరిగి మరింత పటిష్టంగా నిర్వహించాలి**

**కోర్టు మానిటరింగ్ పద్ధతిని సమీక్షించి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి**

**జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్):– జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్చార్జిలతో, సీఐలతో, డిఎస్పి లతో సిబ్బందితో సిబ్బంది ఇకనుండి తీసుకోవాల్సిన పాటించవలసిన పద్ధతులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవేయులు పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న రౌడీలను గ్యాంగులను ఏరివేసే దిశగా విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు సిబ్బంది సకాలంలో ప్రజలకు హాజరయ్యేలా చూసుకోవాలని తెలిపారు. సిబ్బందికి వీక్లీ ఆఫ్ వచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని, ప్రతి ఒక్క సిబ్బందికి ఎలాంటి అడ్డంకులు లేకుండా తనదైన సెలవులను సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని తెలిపారు. సిబ్బంది అందరికీ ఎలాంటి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని, లేనియెడల తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. డయల్ 100 ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు పోలీసు మీకోసం కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్థూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. విలేజ్ పోలీస్ విధానాన్ని తిరిగి పున ప్రారంభించిన ప్రతిష్టంగా నిర్వహించాలని తెలిపారు. షీ టీం బృందాన్ని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ మహిళలపై ఉన్న ప్రత్యేక సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నాకబంద్ నిర్వహిస్తూ అక్రమ కార్యక్రమాలను, దొంగ వాహనాలను గుర్తిస్తూ నిర్వహించాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు. కలప అక్రమ రవాణా, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సి హెచ్ నాగేందర్, సిఐలు, ఎస్హెచ్వోలు ఆర్ఐలు, ఎస్ఐబి, డిసిఆర్బి, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించకండి - ఫైన్లకు గురికాకండి.

**పట్టణంలో సీసీ కెమెరాల ఆధారంగా ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఫైన్లు.**

**త్రిబుల్ రైడింగ్, విత్అవుట్ హెల్మెట్, రాంగ్ రూట్, రాంగ్ పార్కింగ్ లాంటి పై సీసీటీవీ కెమెరాల ద్వారా ఫైన్.**

**అవగాహనాలతో కూడిన ఫ్లెక్సీలను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో అవగాహన ఫ్లెక్సీలు, ఆడియో విధానం ద్వారా ప్రజలకు అవగాహన**




**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్):-**

ఆదిలాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీటీవీ కెమెరాలతో ఇకనుండి ట్రాఫిక్ నియమనిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఫైండ్లను విధించనున్నట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈరోజు స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మరియు ఉట్నూర్ ఏ ఎస్ పి కాజల్ సింగ్ డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి పోతారం శ్రీనివాస్ సిహెచ్ నాగేందర్ లు అవగాహనతో కూడిన ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని లేనియెడల సీసీ కెమెరాల ఆధారంగా ఆటోమేటిక్గా ఫైన్లకు గురి అవుతారని తెలిపారు. ఈ సీసీ కెమెరాలు ముఖ్యంగా విత్అవుట్ హెల్మెట్, రాంగ్ రూటు ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రేష్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ లాంటి అంశాలలో వాహనదారులకు ఫైన్లను విధించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. పట్టణంలోని ప్రధాన కూడలిన వినాయక చౌక్, కొమరం భీమ్ చౌక్, బస్టాండ్ ప్రాంతం, కిసాన్ చౌక్లు నందు అవగాహనతో కూడిన ఫ్లెక్స్ లను మరియు ఆడియోకు క్లిప్పులను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా, ప్రమాదాలు గురైనప్పుడు ప్రాణనష్టం జరగకుండా తగ్గించడానికి ఇలాంటి నిర్ణయాలను ప్రభుత్వం ద్వారా తీసుకోబడడం జరుగుతుందని తెలిపారు.

# సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి.

**తిరిగి డబ్బులు అందజేసే విధంగా కృషి చేసిన జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపిన బాధిత రైతులు.**

**6 గురు రైతుల దాదాపు రూ 8 లక్షల డబ్బు తిరిగి బ్యాంకు ఖాతాలలోకి డబ్బులు జమ.**

**శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించిన రైతులు**

**ఎలాంటి సమస్యలకైనా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (రిపబ్లిక్ న్యూస్):-**

ఆధునిక సమాజంలో సైబర్ క్రైమ్ పెరుగుతున్న వేళ ఆదిలాబాద్ జిల్లా వాసులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ ఎలాంటి సైబర్ క్రైమ్ చోటు చేసుకున్న వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఐపీఎస్ తెలిపారు. గత సంవత్సరం పోస్ట్ ఆఫీస్ నందు రైతుల ఖాతాలోని డబ్బులను తన సొంత ఖాతాలోకి మళ్లించిన ఒక ఉద్యోగి తో మొదలైన బాధితులలో, మిగిలిపోయిన ఆరుగురికి ఈరోజు తమ డబ్బులు తిరిగి తమ ఖాతాల్లోకి వచ్చే విధంగా కృషి చేసిన నూతన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలియజేశారు. రైతుల డబ్బులు తిరిగి వచ్చేందుకు జిల్లా ఎస్పీ సైబర్ క్రైమ్ డిఎస్పి తో దేశ రాజధాని ఢిల్లీకి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది.

బాధితుల్లో

1) జిల్లెల్ల మోహన్, భీంపూర్ మండలం, తిరిగి వచ్చిన డబ్బు లక్ష రూపాయలు.

2) నక్కల జగదీష్ తంతోలి గ్రామం తిరిగి వచ్చిన డబ్బులు రెండు లక్షలు.

3) నాగుబాయ్ చించు ఘాట్ గ్రామం తిరిగి వచ్చిన డబ్బులు ఒక లక్ష 30 వేలు.

4) ఆశమ్మ ఆర్లీ మండలం, తిరిగి వచ్చిన డబ్బులు 86 వేల రూపాయలు.

5) జలల వెంకటి,

6) జగదాంబ ఫెర్టిలైజర్స్ వారి డబ్బులు తిరిగి వారి ఖాతాల్లోకి జమ అయినట్లు తెలియజేశారు. రైతుల డబ్బులు తిరిగి రావడానికి కృషి చేసిన జిల్లా ఎస్పీ గారికి, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి హసీబుల్లా, సిబ్బంది ఏసుదాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైలు నుంచి దూకిన యువతి... హైదరాబాద్‌లో భద్రతపై కేటీఆర్ ఆందోళన

**యువకుడు అత్యాచారయత్నం చేయడంతో ఎంఎంటీఎస్ నుండి దూకిన యువతి**

**గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి**

**నగరంలో నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకడటం లేదన్న కేటీఆర్**



హైదరాబాద్ మార్చి 24(రిపబ్లిక్ న్యూస్)

నగరంలో పట్టపగలు నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకాడటం లేదని, ఇందుకు ఎంఎంటీఎస్ రైలు నుంచి ఒక యువతి దూకిన ఘటనే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అత్యాచారయత్నం నుంచి తప్పించుకోవడానికి ఓ యువతి కదులుతున్న రైలు నుంచి దూకవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరమని కేటీఆర్ అన్నారు.

ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను డిమాండ్ చేస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీసులు, తెలంగాణ మహిళా–శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ బాధితురాలికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

ఈ అంశం రైల్వేల పరిధిలో ఉన్నప్పటికీ, ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు అని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నట్లు ఈ ఘటన ద్వారా వెల్లడవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. నేరస్థులు పట్టపగలు దారుణమైన నేరాలు చేయడానికి ఎందుకు భయపడటం లేదని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాకు చెందిన యువతి సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు ఎంఎంటీఎస్ రైలులో వెళుతోంది. ఆమె మహిళల కోచ్ ఎక్కింది. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఘటన జరిగినప్పుడు బోగీలో ఆమె ఒక్కతే ఉండటం గమనించి యువకుడు అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆమె కొంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందకు దూకింది. గాయపడిన ఆమెను పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

## సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

## సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 24(రిపబ్లిక్ న్యూస్) ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు– ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు

## హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ



టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.



# కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ఉగ్రవాద కదలికలపై తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రజనీకాంత్



సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు

# ఎన్టీఆర్ కొత్త లుక్

జపాన్ లో తెలుగు చిత్రాలకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆర్ఆర్ఆర్ చిత్రంతో ఎన్టీఆర్ జపాన్ లో విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్నాడు. ఆయన నటించిన దేవర చిత్రం ఇప్పుడు జపాన్ లో విడుదల కానుంది. దేవర జపాన్ లో రిలీజవుతున్న నేపథ్యంతో, ప్రమోషన్స్ కోసం ఎన్టీఆర్ ప్రస్తుతం అక్కడే ఉన్నాడు. ప్రస్తుతం అక్కడ దేవర-ఎన్టీఆర్ మేనియా నెలకొంది. ఈ క్రమంలో, ఎన్టీఆర్ కు సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. స్లిమ్ లుక్ తో తారక్ కొత్తగా కనిపిస్తుండడాన్ని ఈ ఫోటోల్లో చూడొచ్చు. మరో విషయం ఏమిటంటే... ఎన్టీఆర్ కు జపాన్ లో అభిమాన సంఘం కూడా ఉంది. దేవర రిలీజ్ నేపథ్యంలో, టోక్యో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యోషి స్పందించారు. ఎన్టీఆర్ నటనను తాము ఎంతగానో ఇష్టపడతామని వెల్లడించారు. ఆయన సినిమాలు ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంటాయని తెలిపారు. దేవర చిత్రం చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని యోషి చెప్పారు.

ఇక, జపాన్ లో ఎన్టీఆర్ హవా చూసి దేవర చిత్రబృందం ఆనందంతో పొంగిపోతోంది. దేవర చిత్రం జపాన్ ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఉంటుందని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ డ్రామా జపాన్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని యూనిట్ సభ్యులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ఆమె కూతురితో నటించటానికి కూడా సందేహించను : సల్మాన్‌ఖాన్





బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్. ఈ సినిమాకు మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనుంది. ఈ మూవీ మార్చి 30న ఈద్ పండుగ కానుకగా థియేటర్లలోకి రానుంది. అయితే, ఈ సినిమాలో రష్మిక, సల్మాన్ మధ్య ఏజ్ గ్యాప్‌పై నెట్టింట తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఏజ్ గ్యాప్ వివాదంపై సల్మాన్ స్పందించారు. ఈ మేరకు విమర్శకులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'నాకు, హీరోయిన్ రష్మికకు మధ్య దాదాపు 31 ఏళ్ల వయసు తేడా ఉందని కొందరు అంటున్నారు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదు. ఆమె తండ్రికి కూడా సమస్య లేదు. వాళ్లకే లేని సమస్య మీకు ఎందుకు..? రష్మికకు పెళ్లయ్యాక ఆమె కూతురితో కూడా నటిస్తా. వాళ్లకు లేని ప్రాబ్లమ్స్ మీకెందుకు..?' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం సల్మాన్ రియాక్షన్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.

# ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' టీజర్

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యంగ్ హీరో సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' తో మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో ప్రతి ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో నిండిపోయింది. ఇక ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ హీరోయిగా నటిస్తోంది. ఈ సినిమాకు రామ్ గోధల దర్శకత్వం వహిస్తుండగా... వీ ఆర్ట్స్ పతాకంపై హరీశ్ నల్ల నిర్మిస్తున్నారు. మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ బాణీలు అందిస్తున్నారు. అనితా హసనందిని, అలీ, బబ్లూ పృథ్వీ రాజ్, రవీందర్ విజయ్, మొయిన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ వేసవిలో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఉల్లి రైతు కంట కన్నీరు



## ☛ మహారాష్ట్ర నుండి నాణమైన ఉల్లి దిగుమతి ☛ పడిపోతున్న ఉల్లి ధరలు

## ☛ బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ కు ఆగిన ఎగుమతులు

**కర్నూలు బ్యూరో, మార్చి 24 :( రిపబ్లిక్ న్యూస్)**
వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో ఉల్లి రైతులకు సరైన గిట్టు బాటు ధర రాకపోవడంతో రైతులు కన్నీరు మున్నీ రుగా విలపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు రేటు రాకపోవడంతో రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. బ్యాంకులలో తీసుకున్న రుణాలు చాలకపోవడంతో ప్రైవేటు వడ్డీ గాళ్ళ వద్ద అధిక వడ్డీలకు తీసుకొని ఉల్లి పంటలు సాగు చేశారు. ఉల్లి పంట దిగుబడి బాగానే వచ్చిన రేట్లు మాత్రం ఆశాజనకంగా లేవు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు మహారాష్ట్ర నుండి నాణ్యమైన ఉల్లిని దిగుమతి చేసుకుంటున్నారు. ఎంతో జిల్లా రైతులకు సరైన ధరలు రావడం లేదు. మహారాష్ట్ర ఉల్లి నాణ్యత ఎక్కువగా ఉండడంతో వ్యాపారస్తులు మహారాష్ట్ర నుండి దిగుమతి అయిన ఉల్లినే కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 మార్కెట్ యార్డులల్లో ఉల్లికి సరైన గిట్టుబాటు ధర లభించడం లేదు. పడిపోతున్న ఉల్లి ధరల కారణంగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
భారీగా నష్టపోతున్నామని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### మహారాష్ట్ర నుండి నాణ్యమైన ఉల్లి దిగుమతి

ఉమ్మడి కర్నూలు జిల్లాకు మహారాష్ట్ర నుండి నాణ్యమైన ఉల్లి ఎక్కువ దిగుమతి



చేసుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో రైతులు ఉల్లి పంటను ఎక్కువ సాగు చేశారు. ఒకప్పుడు జిల్లా రైతులు పండించిన ఉల్లి బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ కు కూడా పంపించేవారు. ప్రస్తుతం ఉల్లిధర భారీగా పడిపోవడంతో రైతులు దిక్కులు తోచని స్థితిలో కొట్టు మీట్టాడుతున్నారు. ఉల్లి కి సరి అయిన ధర రాకపోవడానికి ప్రధాన కారణం మహారాష్ట్ర నుండి ఎక్కువ సంఖ్యలో ఉల్లి కర్నూలు వ్యవసాయ మార్కెట్ కు వస్తుంది. మహారాష్ట్ర ఉల్లి ఎక్కువ నాణ్యత ఉంటుంది. వినియోగదారులతో పాటు వ్యాపారస్తులు కూడా ఈ ఉల్లిని ఎక్కువగా ఇష్టపడుతున్నారు.

### పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ కు ఆగిన ఉల్లి ఎగుమతులు

కర్నూలు రైతులు పండించిన ఉల్లి పంటను ఏకంగా పశ్చిమ బెంగాల్ బంగ్లాదేశ్ కు ఎక్కువ స్థాయిలో సరఫరా చేసేవారు. అక్కడ ధరలు కూడా బాగా వస్తున్న కారణంగా ఎగమతికి కొంత డబ్బు ఖర్చు అయినప్పటికీ రైతులు అక్కడికే తమ పండించిన పంటలను అక్కడే ఉల్లిని ఎగు మతి చేసేవారు. పెట్టిన పెట్టుబడి పోగా రైతులు ఆలోచించిన రీతిలోనే ఆదాయం బాగా వచ్చేది. రైతుల ఇంట్లో సిరుల పంటలు కురిసేవి. రైతులు ఏ కష్టం లేకుండా సంతోషంగా ఉండేవాడు. ప్రస్తుతం మార్కెట్లో ఉల్లి ధర బాగా పడిపోయింది. దీంతో దిక్కుతున్న పరిస్థితిలో రైతులు కొట్టు మిట్టాడు తున్నారు. ప్రస్తుతం అక్కడ కూడా ధరలు ఆశ జనంగా లేకపోవడంతో తమ ఉల్లి పంటలను ఇక్కడే విక్రఇస్తున్నారు.

### ఉల్లి రైతుల కంట కన్నీరు తెప్పిస్తోంది

నిన్నమొన్నటి వరకు రైతన్నలను కాస్త ఆదుకున్న ఉల్లి నేడు కన్నీరు పెట్టిస్తోంది. అన్ని వ్యవసాయ ఉత్పత్తుల బాటలోనే రోజురోజుకూ ఉల్లి ధర పతనం అవుతోంది. అమాంతం పడిపోయిన ఉల్లి రేట్లతో భారీగా నష్టపోతున్నామని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్?లో గత కొంతకాలంగా మిర్చి, కంది, వాము, వేరుశెనగ తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉల్లి పంటకు మొన్నటి వరకు స్థిరంగా గిట్టుబాటు ధర లభించింది. ఇదే ధరలు కొనసాగుతాయని ఆశించిన రైతుకు తీవ్ర నిరాశే ఎదురైంది. గత వారం రోజుల నుంచి ధరల పతనం ప్రారంభమైంది. ప్రస్తుతం సగానికి పైగా ధరలు పడిపోవటంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కర్నూలు మార్కెట్?కు రోజూ 700 నుంచి 1000 క్వింటాళ్ల ఉల్లి దిగుబడులు వస్తున్నాయి. క్వింటా ధర అత్యధికంగా 14 వందలు, కనిష్ఠ ధర రూ. 300 నుంచి రూ. 500 వరకు పలుకుతోంది. దీంతో కనీసం పెట్టుబడులు సైతం రావటం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.
కర్నూలు జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఉల్లి దిగుబడులు త్వరగా పాడవుతున్నాయి. మరోవైపు డిమాండ్ లేక పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్?లకు ఎగుమతులు దాదాపు ఆగిపోయాయి. మహారాష్ట్ర నుంచి నాణ్యమైన ఉల్లిగడ్డలు అధికంగా వస్తుండటంతో వాటితో కర్నూలు ఉల్లి పోటీపడలేకపోతోంది. ఫలితంగా ఉల్లి ధరలు పడిపోతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ధరల పతనం ఇదే విధంగా కొనసాగితే సాగు చేసే పరిస్థితి ఉండదంటున్న రైతులు ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

### ఎగుమతి సుంకం రద్దు, తగ్గనున్న ఉల్లి ధరలు

సామాన్య ప్రజలకు గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎగుమతి సుంకం ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం తో ఉల్లి ధర మరింత తగ్గే ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో ఉల్లి రేట్లు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. అయితే రైతులకు మాత్రం సరైన ధరలు వచ్చే అవకాశం లేదు.
ఉల్లి ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 1 2025 నుంచి ఉల్లిపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించారు. కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని “సున్నా”కి తగ్గించడంతో ధరలు మరింత తగ్గుతాయని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.

### సుంకం తగ్గితే రైతులకు ఊరట

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, రైతుల పట్ల సానుకూల దృక్కోణాన్ని ప్రతిబింబిస్తుంది. రైతులకు కొంత లాభదాయకమైన ధరలతోపాటు, వినియోగదారులకు కూడా ఉల్లి రేట్లు అదుపులో ఉంటాయి అని భావిస్తున్నారు. రబీ పంటలు బాగా పండిన క్రమంలో ఈ ధరలు మరింత తగ్గుతాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. ముఖ్యంగా రిటైల్ ధరలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో ప్రజలు ఎక్కువ ఉల్లిని కొనుగోలు చేసే అవకాశం ఉంది ఇది మార్కెట్లో సరైన సరఫరా గమనాన్ని నెలకొల్పి, ప్రతి స్థాయిలోనూ ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ నిర్ణయం దేశీయ, అంతర్జాతీయ ఉల్లి మార్కెట్లను ప్రభావితం చేస్తుంది. సరైన సరఫరా, ధరల నియంత్రణతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తుంది.

# ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్ల పనులు 100 శాతం పూర్తి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, మార్చి 24, రిపబ్లిక్ న్యూస్ :-**
ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా ప్రారంభించిన రోడ్ల నిర్మాణ పనులు వంద శాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ అండ్ బీ రోడ్లకు ఉన్న పాట్ హెూల్స్ ను జిల్లాలో వంద శాతం పూర్తి చేయడం, అదే విధంగా పంచాయతీ రోడ్లకు సంబంధించి స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సిసి రోడ్లను 96 శాతం పూర్తి చేసి జిల్లాను ప్రధమ స్థానంలో నిలిపారని ఇందుకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశించిన 75 లక్షల పని




దినాల లక్ష్యంలో ఇప్పటి వరకు 73 లక్షల పని దినాలు కల్పించామని... పెండింగ్లో ఉన్న లక్ష్యాన్ని అధిగమించి ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంట నీటి కుంటలు, పర్కులేషన్ ట్యాంక్స్, ఫిష్ ట్యాంక్స్ తదితర వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోగా మస్టర్ మొత్తాన్ని వంద శాతం పూర్తి అప్డేట్ చేసి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
పి4 సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. అదే విధంగా జిఓఎంఎస్.37 ప్రకారం నియోజకవర్గ ప్లాన్ ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రీవెన్స్ కు వచ్చే వారి దరఖాస్తులను మండల స్థాయిలోనే పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లాలోని పట్టణాలలో ఉన్న ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్ళు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పి4 సర్వేకు సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.
శ్రీశైలంలో జరగు ఉగాది ఉత్సవాలకు సంబంధించి పెద్ద ఎత్తున కర్ణాటక నుండి ప్రజలు వస్తున్న సందర్భంగా మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ, ఆత్మకూరు ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కోవెలకుంట్ల, దొర్నిపాడు, గోస్పాడు మండలాల్లో పంట నష్టం అంచనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# వికలాంగ విద్యార్థులకు ల్యాప్టాప్ ల పంపిణీ.







నంద్యాల ప్రతినిధి, మార్చి 24, రిపబ్లిక్ న్యూస్ : పిజిఆర్ఎస్ కార్యక్రమంలో డిప్లొమా, డిగ్రీ, పిజి తదితర కోర్సులు చదువుతున్న వికలాంగ విద్యార్థులకు 12 ల్యాప్టాప్లు, వినికిడి లోపం ఉన్నవారికి 06 టచ్ ఫోన్లను జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతులమీదుగా పంపిణీ చేయడం







# పాడి రైతులకు శుభవార్త.

**నంద్యాల, మార్చి 24, రిపబ్లిక్ న్యూస్ :**



కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సమితి తీసుకున్న నిర్ణయం ప్రకారం మార్చి 16వ తేదీ నుంచి పాడి రైతులకు పాల సేకరణ ధర పెంచడం అయింది. పాడి రైతులకు పశు పోషణ సంబంధించి అన్ని ధరలు పెరిగినందున ఈ విషయాన్ని గుర్తించి రైతులకు పాల సేకరణ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గేద మరియు ఆవుపాల ఉత్పత్తిదారులకు ఈ పెరిగిన ధరలు వర్తించనున్నాయి. పాల సేకరణ ధరను కేజీ వెన్న( కేజీ ఫ్యాట్ ) శాతం ఆధారంగా గేదె పాలకు కిలో 740 రూపాయల నుంచి 760 రూపాయలు, ఆవుపాల ధరను ఒక రూపాయి చొప్పున పెంచబడింది. పెరిగిన పాల సేకరణ ధరలు కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, జిల్లాల్లో పాలు పోస్తున్న రైతులందరికి వర్తిస్తాయనీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించండి

జరిగింది.

## పిజిఆర్ఎస్ కు 203 దరఖాస్తులు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మార్చి 24, రిపబ్లిక్ న్యూస్ :-**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతోపాటు ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించాలన్నారు. జిల్లాలో దాదాపు 30 వేల అర్జీలు పరిష్కరించామని సంబంధిత ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించేందుకు ప్రత్యేకత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**
1) గడివేముల మండలం గడిగరేవుల గ్రామానికి చెందిన శ్రీనివాసులు తనకు సర్వే నెం.245బి నెంబరులో ఎకరా పది సెంట్ల భూమి ఉందని, సదరు పొలంలో నంద్యాల– నందికొట్కూరు పక్కన ఉన్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ తీగలు ఉన్నందున మా జీవనఉపాధికి చాలా ఇబ్బందిగా ఉందని సదరు పొలాన్ని పరిశీలించి తీగలు తీయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) చాగలమర్రి మండల కేంద్రానికి చెందిన ముల్లా అబ్దుల్లాకు సర్వే నెం.323/3, 323/4, 323/5, 332/1, 332/2, 333 లో కొంత పొలం వుందని, గతంలో జరిగిన రీసర్వేలో భాగంగా సదరు భూమిని జాయింట్ ఎల్పిఎంగా మార్చడం జరిగిందని, సదరు పొలాన్ని తిరిగి సబ్ డివిజన్ గా చేయమని కోరుతూ జిల్లా కలెక్టర్




దరఖాస్తు సమర్పించుకున్నారు.
3)గోస్పాడు మండలం చాపిరేవుల గ్రామంలో స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించి ఇస్తామన్న సమయంలో ఇవ్వలేకపోవడానికి గల కారణాలేంటిని గోస్పాడు తాసిల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించారు
4) సిరివెళ్ల మండలం మహాదేవపురం చెంచు కాలనీవాసులకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో వున్న ఇబ్బందులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 203 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com